# కుర్రజ్ఞానం

ధియేటరు మిలానీలో వదహారణాల సెక్సు చిత్రం మూడువారాలు నుండి ఇసుకపోసినా రాలని జనంతో ప్రతి ఒక్క ఆట కిటకిటలాడి పోతుంది.

చూసిన వారికి పదే పదే చూడాలని తపన!

చూడనివారికి ఏవేవో చూడాలన్న ఆరాటం!

ఆఫీసులో సీనియర్ క్లార్క్‌గా ఉద్యోగం చేస్తున్న జగపతి ఆ చిత్రం చూడాలన్న కోరికతో మూడు సి.ఎల్.లు తీసి చేంతాడులాటి క్యూలో గంటలు తరబడి నిలబడినా బుకింగ్ కౌంటర్ ఠక్కున వీడిన కుమ్ములాట ధాటికి తట్టుకోలేక బ్రతికి ఉంటే బలుసు ఆకులైనా తిని సినిమా చూడవచ్చు అని తనకితానే సరివుచ్చుకొని టికెట్లు కోసం ఒకరిద్దరు స్నేహితులుకి అదనంగా చెప్పి ఉంచా.

జగపతికి అదృష్టం వెన్నుతట్టింది. ఓ ప్రాణ స్నేహితుడు ఏ బాదరాబందీ లేకుండగానే రెండు టిక్కెట్లు సర్దుబాటు చేశాడు.

జగపతి ఒక్క ఊవున ఇల్లుచేరి భార్య వందనికి ఆ చిత్రం గొప్పతనం గురించి చెప్పి వేగ ంగా సిద్ధం కావమన్నాడు.

వందనం నివ్వెరపోయి 'మన పుత్రరత్నంకి నాలు గేళ్ళు నిండొస్తున్నాయ్! ఇప్పటికే మనం వెళ్ళే ప్రతీ సినిమాకు వెంట పెట్టుకొని వెళ్ళడంవలన సిన్మాల్లో బూతుపాటలు, పిచ్చి అరువులుతో నలుగురిలో నాకు తలకొట్టినట్లవుతోంది! మంచి మాటల తో బామ్మదగ్గర విడిచి పెట్టేద్దాం!'– సెక్రటరీలా సలహా ఇచ్చింది.

అదనంగా బామ్మగారికి ప్రీతికరమైన గట్టి పకోడాలు తీసుకొని వస్తానని ఎర చూపించా.

తన ప్రయత్నం బెడిసికొట్టలేదు. బామ్మ తలూపింది.

జగపతి వందన ఉషారుగా స్కూటరులో రైయ్ మన్నారు.

పిక్చరు విడిచిపెట్టారు.

హాలుబయట అమ్ముకునేవారి అరువులతో ఆగిపోయిన యుద్ధం తిరిగి ప్రారంభం అయినట్లయ్యింది.

జగపతి కొడుకు కోసం పాతిక రూపాయలతో ఓ కీబొమ్మ, బామ్మగారి కోసం పకోడా పొట్లాం కట్టించి హడావిడిగానే ఇల్లు చేరాడు భార్య వందనతో.

బామ్మగారు విధి అరుగుమీద రామకోటిని పరీక్ష నిచ్చే విద్యార్థినిలా నిగ్రహంగా వ్రాసుకుంటుంది. జగపతి బామ్మకు పొట్లాం అందించి 'ఒసేవ్ బామ్మా మా హీరో గారేరీ...? వ్యంగ ధోరణిలో అన్నాడు.

బామ్మ ఠక్కున పొట్లాం విప్పి"ఆ గుంట వెధవ ఇక్కడెక్కడో ఆడుకుంటుంటాడు చూడురా!"– దీర్ఘంగా అంది.

జగపతి ఉన్న మూడు గదులు గాలించాడు. కొడుకు జాడ ఎక్కడా కనబడలేదు. అప్పుడప్పుడు తనని ఓ ఆట పట్టించడానికి ఏ బీరువా వెనుకనో నక్కి పోతుంటాడు. ఆ విషయం గుర్తుకు రాగానే అన్నింటి వెనుకా అనుమానంగా కలియచూశాడు. ఫలితం శూన్యం.

తన దీర్ఘాలోచనలో ఓ గాంధ్రుపిల్లి అరువు! ఎడమ కన్ను ఒకటే అదురు!

ఎదురైన వండనితో 'చాలా సేపటిమంచి నా ఎడమకన్ను ఒకటే అదరిపోతుంది... లాభమా...నష్టమా?' అన్నాడు.

ఆమె ఫక్కున నవ్వి 'సారీ... నష్టం!' జవాబు చెప్పి నాటకంలో అతిథి పాత్రధారిణిలా నిష్క్రమించింది.

జగపతి గుండెలు దడ మరింత వేగాన్ని వుంజుకున్నవి.

తిరిగి బామ్మవద్దకు వెళ్ళి 'ఒసేవ్.. బామ్మా గుంట వెధవదు జాడ ఎక్కడా కనబడి చావడం లేదు! ఎక్కడకు వెళ్ళి వుంటాడు... చెప్మా?' ఆతృతగా, అనుమానకరంగా అన్నాడు.

బామ్మకు భరించరాని కోపం ముంచుకు వచ్చింది. "బాగుందిరా ఈ విడ్డూరం నేనేమైనా నీ కొడుకుని చెంగున ము డివేసుకుని తిరుగుతున్నాననుకున్నావా? అవును మేడమీద చూశావట్రా? అంది.

జగపతికి అప్పుడు తన సువుత్రుడు తరచుగా మేడమీదకు అందే జామకాయలను రెమ్మలు నుండి కోయడం అలవాటు గుర్తుకు వచ్చి ఒక్క ఊవున దేవస్థానం లాటి మేడమెట్లు కంగారుగా ఎక్కి పైభాగం చేరాడు.

అక్కడ తన కళ్ళకు ఒక చిన్నసైజు లాగు... గౌను... పడి వున్నాయి. కాకి ఒకటి తన్ని రివ్వున ఎత్తుకుపోయింది.

జగపతి అటు ఇటు కలియచూశాడు.

గుంట వెధవడి జాడ ఎక్కడ కనబడలేదు. భారంగా అడుగులు వేసుకుని వెళ్లాడు. ఒ చోట పాడుపడిన మంచాలు, తడకలు, చెత్తాచెదారం పడి వున్నాయి. అవి నిదానించి చూశాడు. అక్కడ అస్పష్టంగా ఏదో కనబడింది.

అనుమానంగా చిరుగుల గోనెను తొలగించాడరు.అక్కడ తన సువుత్రుడు ఎదురింటి మూడు ఏళ్ల జ్యోతి ముచ్చటగా ఆడుకుంటున్నారు చిన్ని, చిన్ని పిడతలతో.

జగపతికి ఆశ్చర్యం కలిగి 'ఇక్కడేం చేస్తున్నార్రా? బాబూ!' అన్నాడు తడబడుతూ.

నాలుగేళ్ల బాబిగాడు' మరేమో...డాడీ! మేము... అమ్మానాన్న ఆడుకుంటున్నాం' ముద్దుగా అన్నాడు.

ఆ మాటలు వినగానే జగపతి చేతిలోని కీలు బొమ్మ దబ్బున జారిపడిపోయింది.

—ఆరుపల్లి

# 'అద్దం కథ'

పోలిష్ చేయబడిన ఉపరితలం కలిగి ఒక క్రమపద్ధతిలో కాంతిని ప్రతిఫలించే వస్తువును 'అద్దం' అంటారు. ప్రపంచం అంతటా ప్రతి యుగంలోనూ మనుష్యులు తమ ప్రతిబింబాలు తాము చూసుకోడానికి వీలుగా చక్కగా ప్రతిఫలించగల అద్దాలను తయారుచేసుకునే ప్రక్రియల కోసం ప్రయోగాలు చేస్తూనే వచ్చారు.

ఈజిప్షియన్‌లు, ఇటస్కన్‌లు, గ్రీక్‌లు, రోమన్‌లు మొదలైనవారు వాడిన మిక్కిలి ప్రాచీనకాలపు అద్దాలను సాధారణంగా బాగా పోలిష్ చేయబడిన పల్చని గుండ్రని లోహపు ఫలకాల రూపంలో ఉండేవి.

మధ్యయుగంలో ఈ చేతి అద్దాల స్థానే నగిషీ పెట్టెలతో అమర్చి వెంట తీసుకొని పోదగిన అద్దాలు వాడుకలోకి వచ్చాయి. దంతంతోగాని, విలువైన లోహాలతోగాని ఆ పెట్టెలు తయారు అయ్యేవి. స్త్రీలను ఇవి ఎక్కువగా ఆకర్షించేవి. వారి వడ్డాణాల నుంచి వేలాడుతూ తరచూ అవి కనిపించేవి. 12వ శతాబ్ది చివర్లో, 13వ శతాబ్ది ఆరంభంలోనో గాజుపలకకు వెనుక లోహపుపూత పూసి అద్దాలు తయారుచేయడం యూరోపియన్‌లు కనిపెట్టారు.

సీనారేకు, పాదరసాల మిశ్రమాన్ని గాజుపలక వెనుక పూసి అద్దాలు తయారు చెయ్యడంలో జర్మనీలోని మూరెంబెర్గ్, ఇటలీలోని వెనిస్ నగరం మిక్కిలి వాసికెక్కాయి. అది 16వ శతాబ్ది నాటి పరిస్థితి. ఆ తరువాత 100 ఏళ్ళకు కూడా 'అద్దం' వెల చాలా అధికంగానే ఉండేది. జన సామాన్యానికి అది అందుబాటులో వుండేది కాదు.

అద్దాల ఉత్పత్తిలో 1835లో పెద్ద మార్పు వచ్చింది. ఆ ఏడాది జర్మన్ కెమిస్టు అయిన 'జస్టిస్ వాన్ లీబిగ్' 'సిల్వరింగ్' అనే పూత పూసే ప్రక్రియ కనిపెట్టాడు. నేటికీ అదే వాడుకలో వుంది. ఈ ప్రక్రియలో సిల్వర్ నైట్రేట్‌లోని వెండిని గాజుపలక మీద పట్టించి, దానికి రక్షణగా లక్కలాంటి పదార్థాన్ని పెయింట్ చేస్తారు.

—'మామిడి మహేంద్ర'